నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
31 జనవరి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# సంపాదనే జాస్తి..!

ఇంట్రో.....గుంటూరుజిల్లావ్యాప్తంగావెయ్యికిపై మెడికల్ షాపులు ఉన్నాయి. ఈ షాపుల్లో విచ్చలవిడిగా మందుల అమ్మకాలు అడ్డగోలుగా ఔషధాల అమ్మకాలు సాగుతున్నా ఔషధ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు.జ్వరం వస్తే డోలో 650 వేసుకుంటే తగ్గిపోతుంది.. దీని ధర రూ.2లు.. అదే జ్వరం వచ్చిందని మెడికల్ షాపునకు వెళితే రూ.100కు తగ్గకుండా బాదేస్తారు.. జ్వరానికి వందఎందుకంటారా..మరి వచ్చినకొనుగోలుదారుడిని రూ.2లతోవదిలేస్తారా..ఎంతో కొంత రాబట్టవద్దు.. అదీ ఇదీ అని రూ.100పైనే బిల్లు చేస్తారు. ఆ మందులు వేసుకుంటే తగ్గక చస్తుందా.. ఎందుకంటే అందులో ఒకటి డోలో 650 ఉండనే ఉంటుంది. మరి మిగిలిన మందులెందుకంటారా అదే మెడికల్ షాపుల వ్యాపార రహస్యం......



- మెడికల్ మాఫియా ఆగడాలు
- అధిక ధరలతో తల్లడిల్లుతున్న రోగులు
- కంట్రోల్ చేయని డ్రగ్స్ విభాగం
- కనిపించని జనరిక్ మందులు
- రోగుల జేబులు ఖాళీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

"జలుబు చేస్తే మాన్‌టెక్ ఎల్‌సీ, సెట్రోజన్.. ఈ రెండు రకాల టాబ్లెట్‌లు రూ.20లు..రోజులో ఉదయం ఒకటి.. సాయం త్రం ఒకటి చొప్పున రెండు రోజులు వేసుకుంటే.. జలుబు మటుమాయం.. అంటే రెండు రోజులకు సుమారు రూ. 40లు ఖర్చు అవుతుంది. అదే మెడికల్ షాపునకు వెళ్లి చూడండి.. నాలుగు రకాలకు తగ్గకుండా మందులు ఇచ్చేస్తారు. బిల్లు చూస్తే రూ .200లకు తగ్గదు. ఇలా ఏదైనా సరే మందుల షాపునకు వెళ్లామా ఇక అంతే.. ఆ దోపిడీకి అంతే ఉండదు.. పావలా టాబ్లెట్‌ను ఏ మాత్రం బెరుకు.. భయం లేకుండా రూ.10లకు అమ్మేస్తారు.. ఎందుకంటే ప్రతి టాబ్లెట్‌పై ధర ఉండదు.. ధర ఉన్న టాబ్లెట్‌లు ఇవ్వరు. మొత్తం 10 టాబ్లెట్స్‌కు కలిపి ఒక చోటే ఎమ్మార్పీ ?ధర ఉంటుంది. ఆ ధర లేకుండా మందులు కట్ చేసి అమ్మేస్తారు. దీంతో కొనుగోలుదారుడికి అసలు ధర ఎంతనేది తెలియదు.ఏదోఇచ్చారువేసుకున్నాం.. తగ్గింది కదా ఇక చాల్లే అని వదిలేస్తాడు. అసలు దోపిడీ అంతా ఇక్కడే జరుగుతోంది"

" నేడు రోగి రోగంతో కాదు.. ముందులు కొనలేకచచ్చిపోతున్నాడు.. ఇదీ ఒక సీనియర్ డాక్టర్ చెప్పిన మాట..ఇది ముమ్మాటికి నిజం.. ఎందుకంటే మెడికల్ షాపుల మాయాజాలం అంతా ఇంతా కాదు.. రోగులను జలగల్లా పట్టి పీడించేస్తున్నారు.. ఏదైనా దీర్ఘకాలిక రోగం వచ్చిందా సామాన్యుడి బతుకు అంతే.. నెలవారీ చింతే.. మందులు కొనలేక.. మెడికల్ షాపు వద్ద బిల్లు కట్టలేకలబోదిబోమంటాడు.. మందు వేసేకోక పోతే ప్రాణాలు పోతాయ్.. అలాగని మందులు కొంటే ఇంట్లో గడవదు.. చివరకు

మిగతా 2 లో..

## ఎన్నికల ప్రక్రియ పై పూర్తి స్థాయిలో
# అవగాహన కలిగి ఉండాలి

### మాస్టర్ శిక్షకులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి
### 2024 సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కండి:జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు




**విజయవాడ, మేజర్‌న్యూస్:**
రానున్న సార్వత్రిక ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేలా ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో మంగళవారం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు ఈనెల 24వ తేది నుండి నేటి వరకు ఎన్నికల ప్రక్రియలో భాగాలైన పోలింగ్, యంసిసి, ఐటి అప్లికేషన్స్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై నాలుగు రోజుల పాటు నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లకు జిల్లాస్థాయి శిక్షకులతో శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశం కీలకమైనదన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. శిక్షణలో వివిధ

మిగతా 2 లో..



## పునర్వ్యవస్థీకరణ చట్టంలోని
# హామీలు నెరవేర్చాలి

### అఖిలపక్ష సమావేశంలో మాట్లాడిన ఎంపీ గల్లా జయదేవ్
### తొలిరోజు ఈ అంశాపై పార్లమెంట్లో మాట్లాడతా
### ఆంధ్రకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేదని వీటిని తక్షణమే అమలు చేయాలని అఖిలపక్ష సమావేశంలో గుంటూరుపార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ మంగళవారం డిమాండ్ చేశారు. 17వ లోక్‌సభ చివరి సమావేశాలు ఢిల్లీలో బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో చేపట్టబోయే ఎజెండాపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ హాజరయ్యారు. ఈసమావేశంలో రామ మందిర నిర్మాణంపై తెలుగుదేశంపార్టీ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. ఏపీ పునర్వ్యవస్థీ కరణ చట్టంలో అమలుకాని హామీలు, ఏపీకి ప్రత్యేక హెూదా, అమరావతి అభివృద్ధికి తోడ్పాటు, పోలవరానికి నిధులు, కొత్త రైల్వేజోన్ అభివృద్ధికి సంబంధించిన హామీలను మరోసారి అఖిలపక్ష

మిగతా 2 లో..

# సంపాదనే జాస్తి..!



(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ప్రాణాలనే బలిపెడుతున్నారు ".

జిల్లాలోని గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి చోట కొంత మంది మెడికల్ షాపుల యజమానులు రోగులను అడ్డదారిన దోచేస్తు న్నారు. వాడే మందులపై అవగాహన లేక పోవడాన్ని మెడికల్ మాఫియా అలుసుగా తీసుకుంటుంది. దీంతో సామాన్యుల, మధ్య తరగతి నుంచి దోపిడీకితెగబడు తున్నారు. గుంటూరు, తెనాలి, పొన్నూరు, మంగళగిరి పట్టణాలతో పాటు పలు గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలోని మెడికల్ షాపుల యజమానులు కొందరు ప్రజల బలహీన తలను అడ్డం పెట్టుకుని మెడికల్ మాఫి యాగా విజృంభించారు. మెడికల్ షాపుల వ్యాపారం లాభసాటిగా ఉండ దంతో విచ్చల విడిగా వెలుస్తున్నాయి. ఒక్క గుంటూరు నగరంలో సుమారు 400, తెనాలిలో 150 లకు పైగా షాపులు ఉంటాయి. దీంతోపాటు మండలాల్లో 100, ఇక డెల్టా లోని అన్ని మండలాల్లో పరిశీలిస్తే ప్రతి మండలంలో సుమారు 10 పది నుంచి 15 వరకు, మెడికల్ షాపులు ఉంటాయి. ఎంత లేదన్నా మైనర్ గ్రామానికి రెండు చొప్పున ఉం టాయి. అయినా ఎవరి వ్యాపా రం వాళ్లది.ఎందుకంటే కొంత మంది ఆర్ఎంపీ డాక్టర్లను అడ్డం పెట్టుకుని వ్యాపారం చేస్తారు. మరి కొన్ని చోట్ల ఏకంగా ఆర్ఎంపీ డాక్టర్లే మెడికల్ షాపులు పెడుతున్నారు.

**జనరిక్.. పక్కదారి!**

మందుల షాపుల్లో మోసాలుఇంతింతికాదయా.. ఇది నిజం. డాక్టర్లు రోగికి రాసే నాలుగు రకాల మందుల్లోను రెండు రకాల మందులు మాత్రమే బ్రాండెడ్ కంపెనీలవి ఇచ్చి మిగిలిన రెండు మందులు జనరిక్ మందులను అంట కట్టేస్తున్నారు. ఎందుకంటే ధరలో వ్యత్యాసమే కారణం. బ్రాండెడ్ కంపెనీకి చెందిన రక్తపోటును తగ్గించే 15 టాబ్లెట్ల షీటు ఎంఆర్పీ రూ.346లు ఉండగా అదే జనరిక్ మందులు 15 టాబ్లెట్లు ఎంఆర్పీ రూ.300లు ఉంటుంది. ఇది ప్రభుత్వం జనరిక్ పేరుతో రూ.150లకే మెడికల్ ఏజెన్సీలకు సరఫరా చేస్తూ అదే ధరకు విక్రయించాలని ఆదే శాలు జారీ చేసింది. మెడికల్ షాపు యజమాని ఎంఆర్పీ రూ.300లకు విక్రయి స్తాడు.అంటే ఆ ఒక్క షీట్లోనే రూ.150 లాభం అన్నమాట.. ఇలా కొందరు మెడికల్ షాపుల యజమానులు జనరిక్ మెడి సిన్ అడ్డం పెట్టుకుని దోచేస్తు న్నారు. ప్రజలకు ఏది జనరిక్ ఏది బ్రాండెడ్ తెలి యక పోవడంతో దోపిడీకితెగబడుతున్నారు. మరో పక్క ఇంటిం టికి తిరిగి వైద్యం చేసే ఆర్ఎంపీలు, పీ ఎంపీలు కొందరు ఈ జనరిక్ మెడిసిన్ను పరిమితికి మించి కొనుగోలు చేసి మధ్య,పేద వర్గాలకు ఖరీదైన మందుల పేరు తో విక్రయిం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో అధికారులు తనిఖీ చేసి కొంతమంది పీఎంపీ వైద్యులు,ఆర్ ఎంపీల వద్ద సుమారు రూ. లక్ష విలువైన రెండు వందల రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి కొన్ని మెడికల్ షాపుల్లో పనికిమాలిన రెండో రకం మందులు ఉన్న సంగతి డ్రగ్స్ అధికారులకు తెలిసినా లంచాలు గుంజి వదిలేస్తున్నట్లు సమాచారం. కొన్ని మెడికల్ షాపుల్లో వారు విక్రయించే మందులకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేకపోవడం పరిమితికి మించి మందులు నిల్వ ఉండడంతో అప్పుడప్పుడు నామ్ కే నాస్తిగా.కేసు లు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. సిబ్బంది కొరతను బూచిగా చూపి మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేయడం లేదు...మందుల వ్యాపారం కరోనా ముందు.. కరోనా తర్వాత అని చూడాలి.. ఎందుకంటే కరోనా తర్వాత చిన్న చిన్న మెడికల్ షాపుల వాళ్లు కూడాకోటీశ్వరులైపోయారు.. ఎందుకంటే తల పోటు వస్తే మెడిసిన్.. జ్వరం వస్తే మెడిసిన్.. జలుబు చేస్తే మెడిసిన్.. కరోనా భయం కారణంగా మందులు వాడని వాళ్లు లేరంటే అతిశయోక్తి కాదు.దీనికి ఇదే ఉబ్ నిదర్శనం..కరోనాకు ముందు జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి రూ. 50 వేలు అప్పు చేసి మెడికల్ షాపు పెట్టాడట. కరోనా రెండేళ్లు ముగిసేసరికి రూ. 50 లక్షల ప్రాఫిట్లోకి వచ్చేశాడట.. ఈ ఒక్క ఉదాహరణ చాలు.. మెడికల్ షాపుల వ్యాపారం ఎంత లాభసాటి అనేది. మరో పక్క ఔషధ నియంత్రణ శాఖ (డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్) ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందుల షాపులపై నిత్యం తనిఖీలు చేయాలి. జిల్లాల విభజన తరువాత ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. దీంతో మెడికల్ వ్యాపారం విచ్చలవిడిగా సాగిపోతోంది.

## పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలు నెరవేర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహాయం కోసం గడువు సమీపిస్తోందని గుర్తు చేసారు, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, సెక్షన్ 93 ప్రకారం, 13వ షెడ్యూల్లో పేర్కొన్న విధంగా, 10 సంవత్సరాల కాలం. ముగుస్తోందని చెప్పారు. ఈ పవిత్రమైన వాగ్దానాలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అమలుచేయాలని గల్లా జయదేవ్ కోరారు. బుధవారం పార్లమెంట్ సభలో ఖచ్చితముగా మాట్లాడుతామని ఆయనగుర్తు చేశారు.

# ఎన్నికల ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుకుని నియోజకవర్గ స్థాయిలో ఆయా బృందాలకు సమగ్ర శిక్షణ అందించి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా తమ వంతు భాధ్యత నిర్వర్తించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుండి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఆయా బృందాలకు ఏఏ తేదీలలో శిక్షణ అందించాలో ఆ మేరకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అందజేయాలన్నారు.

జిల్లాలోని 7 నియోజకవర్గాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు సమావేశ మందిరంతో పాటు తగిన మౌలిక వసతులు సమకూర్చుకోవాలన్నారు. ముఖ్యంగా కంప్యూటర్, స్టాండ్ బై జనరేటర్ విద్యుత్ సరఫరా సౌకర్యం, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండేలా సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుర్తించాల్సి ఉంటుందన్నారు. శిక్షణ సమయంలో ఎన్నికల కమిషన్ సూచనలు, మార్గదర్శకాలను శిక్షణ సామాగ్రితో పాటు అందించాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విధులపై పూర్తిస్థాయి అవగాహనతో ప్రతిదశలోనూ అప్రమత్తంగా



ఉండాలన్నారు. ఎన్నికల విధులపై అన్ని అంశాలపై అధికారులు స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవడం ద్వారా తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించవచ్చునన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తు కార్యాచరణ పై కలెక్టర్ ఢిల్లీరావు దిశానిర్దేశం చేశారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో రాష్ట్ర స్థాయిలో జిల్లా నుండి శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ ఆయా సబ్జెక్టులో ఎన్నికల మార్గదర్శకాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు.

శిక్షణ కార్యక్రమంలో డిఆర్వో ఎస్.వి. నాగేశ్వరరావు, ఆర్డీవో కె.మాధవి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ చక్రపాణి, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన ఇఆర్వోలు, ఏఇఆర్వోలు, ఎలక్షన్ డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రాష్ట్రాల్లోని 62కొత్త మార్కెట్లలో ఐకియా డోర్స్టెప్ డెలివరీ సేవలు




విజయవాడ, మేజర్న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా, తమ ఈ-కామర్స్ డెలివరీలను మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 62జిల్లాల్లో వేల సంఖ్య లో పిన్ కోడ్లకు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఐకియా స్టోర్ల వద్ద షాపింగ్ చేయడానికి సమీపంలోని నగరాలు, పట్టణాల నుండి వస్తోన్న వేలాది మంది కస్టమర్ల ఉత్సాహం, డిమాండ్, సందర్శనలను చూస్తూనే ఉన్నందున ఈ సేవల విస్తరణ జరిగింది. కస్టమర్లు ఐకియా యాప్ని ఉపయోగించి తమకు ఇష్టమైన ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చు.

## రూ.2425కోట్ల పెట్టుబడితో రెండు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించిన అపర్ణ కన్స్ట్రక్షన్స్

విజయవాడ, మేజర్న్యూస్: దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదులో అపర్ణ న్యూలాండ్స్, అపర్ణ సరోవర్ టవర్స్ పేర్లతో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ ప్రాజెక్టలను రూ.2425 కోట్లు పెట్టుబడితో ప్రారంభించినట్లు ప్రకటించింది.

నగరంలో అత్యంత డిమాండ్ ఉన్న తెల్లాపూర్, నల్లగండ్ల ప్రాంతాలలో ఉన్న ఈ ప్రాజెక్ట్లు మొత్తం మీద 2500 కంటే ఎక్కువ అపార్ట్మెంట్లను కలిగి ఉన్నాయి. ఇవి దాదాపు 1475 చదరపు అడుగుల నుండి 3700 చదరపు అడుగుల వరకు వ్యక్తిగత యూనిట్ పరిమాణాలను అందిస్తాయి. ఈ ప్రాజెక్ట్ ఆవిష్కరణలు దక్షిణ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లో అగ్రగామిగా ఉండాలనే కంపెనీ యొక్క నిరంతర ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తాయి.

## మొదటి వార్షికోత్సవం జరుపుకున్న ఒప్పో ఇండియా-నీతి ఆయోగ్ పిపిపి-మోడల్ ఏటీఎల్



విజయవాడ, మేజర్న్యూస్:ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్తో కలిసి, త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈహెచ్ఎస్ఎస్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా ఒక ఏడాదిలో చేరుకున్న మైలురాయిని గుర్తుచేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ను నిర్వహించింది. సెయింట్ పాల్స్, సమీపంలోని సముదాయాల్లోని పాఠశాలల విద్యార్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎల్క్ట్రానిక్స్ మరియు ర్యాపిడ్ ప్రోటోటైపింగ్ ప్రాజెక్టలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం సాధికారత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తిని సృష్టించడం, యువతలో ఎంటర్ప్యూనర్షిప్, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంపై భారత ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న అంశాలకు అనుగుణంగా ఉంది.

## 100 మిలియన్ల శాంసంగ్ గెలాక్సీ పరికరాల్లో గెలాక్సీ ఏఐ

విజయవాడ, మేజర్న్యూస్:భారతదేశంలో గెలాక్సీ ఎస్ 23 సిరీస్ అమ్మకాలు గెలాక్సీ ఎస్ 22 సిరీస్తో పోలిస్తే 1.4 రెట్లు అధికంగా ఉన్నాయి. ఎస్ 23 యొక్క శక్తివంతమైన పనితీరు, ఎపిక్ కెమెరా సామర్థ్యాల కారణంగా ఇది సాధ్యమైంది. ఒక బిలియన్ కంటే ఎక్కువ గెలాక్సీ కస్టమర్లతో మొబైల్ పరిశ్రమలో శాంసంగ్ అగ్రగామిగా ఉంది. దశాబ్దాలుగా వినియోగదారుల నుంచి సేకరించిన అభిప్రాయాలు, మొబైల్ల కోసం ఏఐని ఆప్టిమైజ్ చేయడానికి సంవత్సరాల తరబడి ఆవిష్కరణలు, పరిశ్రమల ప్రముఖులతో భాగస్వామ్యాలతో, గెలాక్సీ ఏఐతో ముందుకు వచ్చింది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్తో సహా, ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 మిలియన్ గెలాక్సీ మొబైల్ పరికరాల్లోకి ఏఐని తీసుకొస్తున్నారు.

# ముగిసిన ఆడుదాం ఆంధ్రా పోటీలు





నందిగామ, మేజర్ న్యూస్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన "ఆడుదాం ఆంధ్రా" టోర్నమెంట్స్ విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతను క్రీడల్లో ప్రోత్సహించి, క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే గొప్ప లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక వారు ఉన్నత స్థానాలకు ఎదగలేకపోతున్నారని.. ఈ పరిస్థితిని గమనించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామస్థాయి నుండి మొదలు మండల జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ది లీడర్ అవార్డుల ప్రదానోత్సవం



నందిగామ, మేజర్ న్యూస్ : ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వ్యక్తులకు ది లీడర్ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. స్థానిక చైతన్య కళాశాల ఆవరణలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి హాజరై అవార్డు గ్రహీతలకు అవార్డుల ప్రధానం చేశారు. ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు తోటకూర సీతారావమ్మ, కళాశాల డైరెక్టర్ అమరనేని కార్తీక్, ఫౌండేషన్ అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ భవిష్యత్ తరాలను కాపాడుకోవాలంటే ప్రతి ఇంటి నుంచి ఒక లీడర్ తయారవ్వాలని పిలుపునిచ్చారు. లీడర్ అంటే పదవుల కోసం కాకుండా బాధ్యతల కోసం పనిచేయాలని తద్వారా పదవులు వాటి అంతట అవే వస్తాయని ఆమె అన్నారు. కళాశాల డైరెక్టర్ అమర్ నేని కార్తీక్ మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారికి అవార్డుల ప్రధానం జరగటం చాలా గొప్ప విషయమని ఇలాంటి కార్యక్రమం తమ కళాశాల ఆవరణ చేయటం సంతోషాన్ని కలిగించిందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు వేదికగా తాము నిలుస్తామని అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలపై సరియైన అవగాహన కలిగి ఉండాలని సమాజానికి తమ వంతు సేవ చేసే అవకాశాన్ని విధిగా బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజం కోసం అనుకున్నప్పుడే అన్ని రంగాల్లో ప్రతిభ చూపే అవకాశం కలుగుతుందని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. కళా సాంస్కృతిక రంగం నుండి తుర్లపాడు గ్రామానికి చెందిన దాసరి నరసింహ రావు( శెట్టి) కళా రంగంలో అవార్డును పొందారు. విద్యారంగము నుండి ఫిజిక్స్ మస్తాన్, యాలము నాగ రామారావులు అవార్డు కైవసం చేసుకున్నారు. సామాజిక సేవా రంగం నుండి డాక్టర్ వీరమాచినేని సౌమ్య, తూములూరి ప్రసాద్ బాబు అవార్డు కైవసం చేసుకున్నారు, రాజకీయ రంగం నుండి కంచల గ్రామానికి చెందిన చలమల సౌందర్య, ఆరో వార్డు కౌన్సిలర్ షేక్ యాకుబ్ అలీ (కట్టప్ప) లు అవార్డు కైవసం చేసుకున్నారు. విద్య, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలు అందించినదుకు గాను పెనుగంచిప్రోలుకు చెందిన వడ్లమూడి విజయలక్ష్మి అవార్డును కైవసం చేసుకున్నారు, అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలు డాన్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. డాన్స్ పోటీల్లో ప్రథమ బహుమతిని శ్రీవిద్య పాఠశాల చెందిన గ్రూప్ డాన్స్ గెలుచుకోగా ద్వితీయ బహుమతి సింధు తృతీయ బహుమతి అంకిత గెలుచు కున్నారు పోటీల్లో ప్రధమ బహుమతి లక్ష్మణ్ ద్వితీయ బహుమతి నవ్య శ్రీ, తృతీయ బహుమతి అనుష్క పాల్‌లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమా దేవి, చైతన్య కళాశాల డైరెక్టర్ అమర్నేని కార్తీక్ ఫౌండేషన్ అధ్యక్షులు కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షు రాలు సీతారావమ్మ, సభ్యులు ధీరజ్ కుమార్, శ్రీ వల్లి పద్మావతి అమ్మవారి కోలాట బృందం, కోలాటం గురువు తోటకూర పద్మావతి, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందివాడలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ రెండోరోజు పర్యటనలో వెనిగండ్ల రాము



నందివాడ, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ 75 వర్ధంతిని పురస్కరించుకుని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బ్రిటిష్ వారిని పారద్రోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు మంచికి మద్దతు పలుకుతూ రామరాజ్య స్థాపనకు మన వంతు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే అసలైన ఘన నివాళి ఆయన బాటలోనే నేను పయనిస్తున్నానన్నారు. మంగళవారం రాము ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో 2వ రోజు కొనసాగుతున్న బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. నందివాడ హై స్కూల్ వద్ద వెనిగండ్ల రాముకు ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజానీకం. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని, టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు రాము వివరించారు. మంగళ హారతులు, పూల మాలలతో వీధి వీధినా రాముకు ఘన స్వాగతం లభించింది. రెండో రోజు గ్రామంలో జరుగుతున్న రాము పర్యటనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు. రెండో రోజు రాము పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆరెకపూడి రామశాస్త్రులు,నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన పార్టీ అధ్యక్షుడు యస్,తారకరామా రావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు కొడమల గంగాధర్, నందివాడ మరియు గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు వేములపల్లి కోదండరా మయ్య,నందివాడ టిడిపి నాయకులు చాట్రగడ్డ రవికుమార్, కొల్లి సుధాకర్, దారం శీను,నంబూరి రాకేష్ ,కొండలు, నేరుసు నాగరాజు, తాటికొండ శ్రీనివాసరా వు, వీర్ల శివ,వీర్ల లోకేష్, మందపాటి నాగరాజు,కొల్లి రమ్య, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కాకరాల సురేష్, యార్లగడ్డ రవి,రామరాజు, యార్లగడ్డ సుధారాణి, నందివాడ మండల క్లస్టర్ ఇంచార్జ్ లు ఉప్పల వెంకటేశ్వరరావు, తుమ్మల మురళి,నందివాడ తెలుగు యువత అధ్యక్షుడు దుర్గారావు, గుడివాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సింగవరపు ప్రభాకర రావు, నందివాడ యూనిట్ ఇంచార్జ్ రాయపాటి రమేష్ ,జనసేన నాయకులు నాగరాజు, సుబ్రమణ్యం, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందనలో నారా శ్రీనిత్య జన్మదినోత్సవం




గన్నవరం, మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం గుంటూరు కి చెందిన నారా అచ్చిరెడ్డి, పద్మావతి పుణ్య దంపతుల కుమార్తె చిరంజీవి శ్రీ నిత్య జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ చిరంజీవి శ్రీ నిత్య ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానంలోకి వచ్చి మంచి సేవలు చెయ్యాలని వెంకట్ అన్నారు. పసి ప్రాయంలోనే పిల్లలు కు సహాయం గురించి నేర్పాలని, స్పందన వంటి సంస్థల దగ్గర కు పిల్లలను తీసుకొని వెళ్ళి వారికి లేని లోటు ఏమిటి మనకు ఉన్నది ఏమిటి అనే విషయాలు చెప్పాలని, ముఖ్యంగా దివ్యాంగులు అంటే పసివాడితో సమానమని వెంకట్ అన్నారు. స్పందనలో దివ్యాంగులకు ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యటానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కి కార్పొరేట్ సంస్థలు దాతలు ముందుకు వచ్చి తోడ్పాటు అందించాలని వెంకట్ అభ్యర్థన చేసారు. అనంతరం బాలలకు స్వీట్లు పండ్లు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్ళు పంపిణీ చెయ్యడం జరిగింది. నిత్య తల్లిదండ్రులకు వెంకట్ ధన్యవాదాలు తెలిపారు.

# సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు



నందిగామ, మేజర్ న్యూస్: పట్టణంలోని కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పుపై మంగళవారం నాడు ఒక ప్రకటనలో మాట్లాడుతూ అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారు.దేశంలో మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది.ఏపీలో ప్రతిరోజూ కనీసం 70 కేసులు నమోదువ్వుతున్నాయి. చంద్రబాబు నాయుడు ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు,సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలి అన్నారు.

# ఘనంగా పగిడిపల్లి వారి నిశ్చితార్థ వేడుక



నందిగామ, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీకరం కళ్యాణ మండపంలో దూలాస్ విద్యా సంస్థల అధినేత పగిడిపల్లి దేవసహాయం కుమారుడు దూలాస్ సేవా సంస్థల నిర్వాహకులు పగిడిపల్లి మణి ఆనంద్ వివాహ నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్. ఆసరా చెక్కులను పంపిణీ



చందర్లపాడు, మేజర్ న్యూస్: గ్రామంలోని శ్రీ అలివేలమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని నాలుగో విడత ఆసరా మంజూరు చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ముందుగా మహిళలతో కలిసి సీఎం వైయస్ జగన్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు మాట్లాడుతూ చందర్లపాడు మండలంలోని 1562 స్వయం సహాయక సంఘాల్లోని 16,566 మంది మహిళలకు వైయస్ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో రూ. 36.88 కోట్ల లబ్ధి జరిగిందని.. కేవలం నాలుగో విడతలోనే రూ. 9.22 కోట్లు ఆసరా డబ్బు మహిళల ఖాతాల్లో జమైందన్నారు. ఎక్కడ కులం, మతం, ప్రాంతం, వర్గం, చివరకు ఏ పార్టీ అని చూడకుండా.. ఓటు వేయకపోయినా పర్వాలేదు అర్హత ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. అక్క చెల్లెమ్మలు బాగుంటేనే కుటుంబం, రాష్ట్రం బాగుంటుందని.. మహిళ సాధికారతకు పెద్దపీట వేసిన జగనన్న ప్రభుత్వం చేయూత ఆసరా లాంటి పథకాలతో వారంతా ఆర్థికంగా తమ కాళ్లపై నిలబడేలా.. సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మాట తప్పి మహిళలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీసుకున్న అప్పులు బ్యాంకుకు చెల్లించకపోవడంతో మహిళలు తాళిబొట్లు అమ్ముకొని బ్యాంకులకు వడ్డీతో సహా చెల్లించాలని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు అన్ని ఫ్రీ అంటూ మళ్ళీ మోసం చేయడానికి వస్తున్నారని.. మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది : యార్లగడ్డ



గన్నవరం, మేజర్ న్యూస్ : నిజం నిప్పులాంటిదని ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని చంద్రబాబు నాయుడు పై ఈ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో సుప్రీం కోర్టుతీర్పు ఇందుకు నిదర్శనమని గన్న వరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. అక్రమ కేసులతో చంద్ర బాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూసిన ఈ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని మంగళవారం ప్రకటనలో ధ్వజమెత్తారు. 40ఏళ్ళ రాజకియ జీవితంలో అవినీతి మచ్చలేని చంద్ర బాబు నాయుడు పై బురద జల్లి లేనిపోని కేసుల్లో ఇరికించి ఇబ్బంది పెట్టాలని చూడటం ఈ ప్రభు త్వాన్ని తగదని హితవు పలికారు. ఎవరెన్ని కేసులు పెట్టినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారని గుర్తుచేశారు. ఐ ఆర్ ఆర్ కేసులో హైకో ర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్ధించడం చూస్తే న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందన్న నమ్మకం నిజమైందన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఈ ప్రభుత్వం ఎప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. పాలకులు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలంతా టిడిపి వైపు ఉన్నారని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాల ను రా కదలి రా సభల ద్వారా చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, ఈ సభలకు ప్రజల నుండి భారీ స్పందన వస్తుందని తెలిపారు. చంద్రబాబు సభలకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నాయకులు దిక్కుతోదని స్థితిలో పడిపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మహిళలపై దాడుల 43 శాతం పెరిగాయని నేషన ల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలో వెల్లడించిం దన్నారు. మహిళలపై నేరాల్లో దేశంలోనే మన రాష్ట్రం ఆరో స్థానంలో ఉందని రాష్ట్రంలో ప్రతిరోజు 70 కేసులు నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు పెరిగిపోయా యని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో రైతుల రుణభారం అధికమైందన్నారు. అన్న క్యాంటీన్ మూసేసిన ప్రభుత్వం పేదలకు కడుపు నిండా తిండి లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పోయారని, ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకఉందని దీంతో వైసీపీ నాయకులు పార్టీకి రాజీనామాలు చేసి దూరంగా వెళ్లిపోతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రజలకు అండగా ఉండే టిడిపికి భారీ మెజార్టీతో పట్టం కట్టేందుకు సిద్ధంగా వున్నారని ధీమా వ్యక్తం చేశారు.

## నందమూరి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



పెదన, మేజర్ న్యూస్ : మండలం పరిధి నంద మూరు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారెంటీ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిం చామని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ హరికృష్ణ ప్రసాద్ తెలిపారు ఈ మేరకు ఆ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ తమ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోను వివరించారు ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రేపు రాబోయే రోజుల్లో ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రజల కు సువర్ణ అవకాశం ఇచ్చే ఉద్దేశంతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబా బునాయుడు ఈ రాష్ట్ర అభివృద్ధికి కంకణం కట్టుకుని ప్రభుత్వా న్ని ఏర్పరిచేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ వైసీపీ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ఈ రాష్ట్ర ప్రజలు సంసిద్ధం వ్యక్తం చేస్తున్నారని కాగితఅన్నారు ....బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో ఉన్నటువ ంటి హామీలను తప్పక నెరవేరుస్తామని రేపు రానున్న రోజుల్లో జనసేన తెలుగుదేశం పార్టీ గెలుపునకు మీరందరూ కృషి చేయాలని ఇంటింటికి వెళ్లి బాండ్ రూపంలో ఇచ్చి వాళ్ళకి తెలియజేయడం జరిగింది ..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సెలపాటి వీర ప్రసాదు రూరల్ మండల జడ్పిటిసి అర్జ వెంకట నగేష్,జనసేన పార్టీ సమన్వయకర్త పంచకర్ల సురేష్ గారు మరియు పెడన మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఊచా వెంకయ్య గారు మరియు ఉపాధ్యక్షులు చీరల నవీన్ కృష్ణ మరియు సత్యనారాయణ గారు, యూనిట్ ఇన్చార్జులు బూతు కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు జనసేన పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వేములపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం



కంచికచర్ల మేజర్ న్యూస్ : మండలంలోని వేములపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం ఉదయం నిర్వహించారుగడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదలకు సైతం మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజలకు మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు జగనే కావాలి మళ్ళీ జగనే రావాలి అనికోరుకుంటున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. జగనన్నను నేరుగా ఎదుర్కొనలేక తెలుగుదేశం, జనసేన, ఇతర ప్రతిపక్షాలన్నీ ఏకమై పొత్తుల కోసం పాకులాడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఎంతమంది కలిసి వచ్చిన జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుస్తారనిప్రజల ఆశీస్సులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట - ఉప్పాల హారిక రాము



పెడన: మేజర్ న్యూస్ : వైసిపి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడేలా పథకాలను అమలుపరుస్తున్నారని మరల మహిళలందరూ జగన్ ను ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము అన్నారు ఈ మేరకు స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు ఈ సందర్భంగా హారిక రాము మాట్లాడుతూ మంచి చేసిన వారిని ఎప్పుడూ కూడా మరచిపోవద్దని, ఎటువంటి లాభపేక్ష లేకుండా ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరచిపోవద్దని కోరారు తొలుత మహాత్మగాంధీ చిత్రపటానికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజల్వన చేశారు. మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలే కాకుండా ఇతర పథకాలు ద్వారా పేదలకు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సీఎం జగన్ పరిపాలన చేశారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పథకాలు అమలుకు దళారి వ్యవస్థ లేకుండా పేదలకు నేరుగా బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేశారని గుర్తు చేశారు. కరోనా కష్టసమయంలో కూడా ఆదుకున్నారని, అటువంటి వ్యక్తికి మనం అండగా ఉందామన్నారు. ఆయన్ని సీఎం చేయడానికి మనవంతుగా స్థానికంగా నాకు మీ ఆశీస్సులు ఇవ్వాలని ఆకాంక్షించారు. వృద్ధులు, అక్కాచెల్లెమ్మలు అండగా నిలుస్తారనే నమ్మకంతో మన జగనన్న పెడన నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారని, ఆ నమ్మకాన్ని మీరు నిలబెట్టాలని కోరారు. పెడన పట్టణంలో ఇప్పటికే జోగి రమేష్ అన్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పూర్తి చేసి ఉన్నారని, తద్వారా ఆయా సచివాలయాలకు నిధులు మంజూరై ఉన్నాయని, వాటి ద్వారా ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం జరుగు తుందన్నారు. తాగునీటి విషయంలో మరింత శ్రద్ధ తీసుకుని శుద్ధజలం అందించడానికి కృషి చేస్తానన్నారు. పట్టణంలోని 407 గ్రూపులకు 4,087 మంది సభ్యులకు రూ. 2.86కోట్లు నిధులను నాలుగో విడత ఆసరా నిధులను మంజూరు చేశారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పెడన నియోజకవర్గ పరిశీలకులు తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి, వైఎస్ ఛైర్మన్లు ఎండీ ఖాజా, బైలపాటి జ్యోతి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ చారుమతి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మల్లి, కౌన్సిలర్లు, మెప్మా అధికారులు, ఆర్పీలు, డ్వాక్రా అక్కాచెల్లెమ్మలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం

గుడివాడ, మేజర్ న్యూస్: టీడీపీ కార్యాలయంలో ఎం కె గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. టిడిపి ఇన్చార్జి వెనిగండ్ల రాము, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాబ్జీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం



గుడివాడ, మేజర్ న్యూస్: పట్టనంలోని ఉపదృష్ట సత్రంలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్యాగబ్రహ్మ వైభవ సభ, ఉపద్రుస్ట ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆరాధనా మహోత్సవం జరిగింది. సంగీత విద్వాంసులు శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో స్వామివారి దివ్యనామ సంకీర్తనల గానం చేస్తూ సాంప్రదాయ బద్ధంగా ఉంచవృత్తి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఘోష్ఠి గానంలో శ్యాంసుందర్ తో పాటు, సతీష్ బాబు, రఘునాథ్, శ్రీదేవి, ప్రవల్లిక, నాగనంది తదితరులు అబ్బుతంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపదృష్ట రామస్వామి శాస్త్రి, నాగేశ్వరరావు, చావలి శ్రీనివాస్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నాని ప్రజల నుండి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో మంగళవారం పలు సమస్యలపై, నియోజక వర్గంలోని ప్రజలు, పెద్దలు, అధికారులు ఎమ్మెల్యే కొడాలి నానిని కలిశారు. ప్రజా సమస్యలను సావదానంగా విన్న ఎమ్మెల్యే కొడాలి నాని, న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసిన ఎమ్మెల్యే నాని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా శ్రేయస్సే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని, తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాజీ లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. సమస్యలపై ఎమ్మెల్యేని కలిసిన వారిలో పలు మండలాల ప్రజలు, పార్టీ పెద్దలు, గుడివాడ తాసిల్దార్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మహమ్మద్ హుస్సేన్ జ్ఞాపకార్థం వారి కుమారుల సంయుక్త సహకారంతో మంగళగిరి పట్టణంలోని 8 మంది చిరువ్యాపారులకు చేయూతనందించారు. మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద లబ్ధిదారులకు తోపుడు బళ్లు పంపిణీ చేశారు. తోపుడు బళ్లను ఉచితంగా అందజేయడం పట్ల నారా లోకేష్, మహమ్మద్ హుస్సేన్ కుమారులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ సంయుక్త సహకారంతో చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందని మహమ్మద్ హుస్సేన్ కుమారులు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గ పేద ప్రజలకు, చిరు వ్యాపారులకు అనేక సంక్షేమ కార్యక్రమా లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని వేల మందికి వివిధ రకాల బళ్లను నారా లోకేష్ సొంత నిధులతో అందజే యడం జరిగిందన్నారు. నారా లోకేష్ ను స్ఫూర్తిగా తీసుకోని నియోజకవర్గ టీడీపీ నాయకులు వారి ఆర్థిక స్థోమత మేరకు పేదలకు సహాయం చేయడం జరుగుతుందని చెప్పారు. జగన్ రాష్ట్రంలోని ఉన్న అన్ని రంగాలను సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. ఇప్పటికే జగన్ కు తాను ఓడిపోతానని ఆర్థమయిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ నమ్మే పరిస్థితి లేదన్నారు. జగన్ పిలిచి టికెట్ ఇస్తామన్న ఎవరూ ముందుకు రావడం లేదని విమర్శించారు. దానికి ఉదాహరణ మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే అని అన్నారు. దొంగలు, దోపిడీదారులు మాత్రమే వైసీపీలో కొనసాగుతున్నారని ఆరోపించారు. అమరావతి రైతులను జగన్ నాశనం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి , మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంకా బాలాజీ గుప్తా, అమరావతి జేఏసీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ సుభాని, అబ్దుల్లా ఖాన్, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు భోగి వినోద్, నవులూరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ హసన్, షేక్ మౌలాలి, రుద్ర శ్రీనివాసరావు, వల్లభనేని భార్గవ్, విన్నకోట శ్రీనివాసరావు, బైరబోయిన శ్రీనివాసరావు, మహమ్మద్ నజీర్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ షరీఫ్, వెలగపాటి విలియం, ఎర్రబాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం అంకారావు, షేక్ సుభాని గల్ఫ్, మల్లెల నాగయ్య, ఉద్దంటే పానకాలు, షేక్ నజీర్, షేక్ హుస్సేన్ కొత్తపేట, షేక్ నాగుల్ మీరా (మందడం మేస్త్రి )జొన్నాదుల బాలకృష్ణ, పొన్నగంటి చిన్నారావు, షేక్ తస్లీమ్ భాష, షేక్ అమీర్, షేక్ కరిముల్లా, షేక్ ఇస్మాయిల్, షేక్ అన్వర్ మేస్త్రి, షేక్ జానీ మేస్త్రి, ఉద్దంటే వీరాంజనేయులు,షేక్ నాగుల్ మీరా, చందోల్ కిరణ్, నూతక్కి మోహన్ రావు, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

# అంగట్లో అమ్మకానికి సిద్ధమైన జగనన్న 'కల'ల ఇంటి స్థల పట్టాలు



దుగ్గిరాల. మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలో అనర్హుల.ను రెవెన్యూ అధికారులు అర్హులుగా గుర్తించి కట్టబెట్టిన జగనన్న కలల ఇంటి స్థల పట్టాలు బహిరంగంగా అంగట్లో అమ్మకాలకు సిద్ధమైనట్లుగా గ్రామంలో మధ్యవర్తుల చే బేరసారాలు నిర్వహిస్తున్నట్లుగా వార్తలు హల్చల్ చేస్తున్నాయి. మండల కేంద్రమైన దుగ్గిరాలలో దుగ్గిరాల, రేవేంద్ర పాడు చింతలపూడి గ్రామంలోని లబ్ధిదారులకు అర్హతలు లేని లబ్ధిదారులను నిరుపేదలుగా గుర్తించి సొంత గ్రామానికి బారెడు దూరంలో సౌకర్యాలు లేని చోట అధిక ధరలకు కొనుగోలు చేసి రెవెన్యూ అధికారులు పట్టాలు కట్టబెట్టడంతో ఈనాడు బహిరంగంగా అమ్మకాలకు సిద్ధమైనట్లుగా గ్రామంలో వార్తలు వినబడుతున్నాయి .గ్రామాల్లో పట్టాలు పొందిన అనర్హులైన నిరుపేదలు అర్హులుగా జగనన్న ఇంటి స్థల పట్టాలు పొందేందుకు మధ్యవర్తుల ద్వారా రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లించి పట్టాలు పొందారనే విషయాలపై గ్రామంలో రెవెన్యూ కార్యాలయాలు వద్ద మరికొన్ని చోట్ల ప్రతిపక్షాల సైతం నిరసనలు తెలిపిన సంఘటన ప్రజలకు విధితమే . వాస్తవంగా పొలాలు, సొంత భవనాలు మెండుగా ఉండి నప్పటికీ అనర్హులైన లబ్ధిదారుల ను అర్హులుగా గుర్తించి జగనన్న ఇంటి స్థల పట్టాలు కట్టబెట్టారని గ్రామాల్లోని నిరుపేదలు పలుమార్లు పలుచోట్ల నిరసనలు తెలిపినా., అధికారులపై తీసుకున్న చర్యలు శూన్యం .కాగా జగనన్న కట్టడాలు పూర్తిగా నిర్మాణాలకు నోచుకోకపోవడం లో. ఆంతర్యం ఏమిటనేది అంతు చిక్కనీ ప్రశ్నగా తల ఎత్తింది . లబ్ది పొందిన అనర్హులైన టువంటి నిరుపేదలు వాస్తవంగా సొంత ఇల్లు సొంత భూములు ఉన్నందునే, ఇళ్ల నిర్మాణాలు చేపట్ట క అమ్మకానికే వడిగడుతున్నార. నే వాదనలు గ్రామంలో బలంగా .విన వస్తున్నాయి. ఇనుము సిమెంటు, స్టీలు ధరలతో పాటు లేబర్ చార్జీలు కూడా పెరిగినందున కొంతమంది లబ్ధిదారులు కట్టలేని పరిస్థితుల వలన, మరి కొద్దిమంది నిరుపేదలు నివాసయోగ్యంగా లేనందున చేతులు. సాపి కూర్చున్నట్లు తెలుస్తోంది. జగనన్న కన్న కలలు నెరవేందుకు రెవెన్యూ అధికారులు ఎంతో ప్రయాసపడి పగలనకా రేయనక ,అన్హర్వులను అర్హులుగా గుర్తించి పెద్దపేట వేయడంతో. ఆ నిరుపేదలు అమ్మకాలకు ఇంటి స్థలాల.ను బహిరంగంగా అంగట్లో అమ్మేందుకు సిద్ధం కావడంతో జగనన్న కలలు కలగా మిగులుతుంద. నే భావనను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



గన్నవరం (ఉంగుటూరు), మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడుతూ అయన పోరాటం ప్రపంచమంతటినీ కదిలించింది. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ నేటికీ ఆదర్శమై నిలిచిందన్నారు. బానిస సంకెళ్ళ నుంచి విడిపించి స్వేచ్ఛా వాయువును మనకందించారు మన జాతి పిత మహాత్మా గాంధీ. ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.సరోజినీ, ఉంగుటూరు గ్రామ సర్పంచ్ కె.వర ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కి ఘన నివాళులు



పెడన, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరము నందు జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ భారతీయుల గుండెల్లో చరస్మరణీయులని అన్నారు. అహింసా మార్గంలో ఉద్యమాలు చేసి ఏదైనా సాధించవచ్చు అని నిరూపించిన మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా, ప్రధాన కార్యదర్శి కె టి మురళీకృష్ణ, కార్యదర్శి జవాజి నాగు, ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు, చిట్టూరి పశుపతినాథ్ బాబు,జల్లూరి రాంబాబు. సభ్యులు ఆచంట తారక వాసు కృష్ణాజిల్లా వాసవి సేవాదళ్ వైస్ చైర్మన్ చిలకల బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదు



కంచికచర్ల మేజర్ న్యూస్ : జాతీయ రహదారి కి ఇరుపక్కల వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదని నందిగామ రూరల్ సీఐ పి చంద్రశేఖర రావు సూచించారు. మంగళవారం స్థానిక జాతీయ రహదారి కి ఇరుపక్కల వ్యాపారాలు నిర్వహించే తోపుడుబండ్లవారు చిరు వ్యాపారులకు సిఐ అవగాహన కల్పించారు. షాపులు ముందు తోపుడుబండ్లు పెట్టడం వల్ల షాపులకు వచ్చే వారు ద్విచక్ర వాహనాలు రోడ్డుపై ఆపుట వలన ట్రాఫిక్ అంతరం ఏర్పడుతుందన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి అంతరాయం కలగకుండా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీ పీత 76వ వర్ధంతి



గుంటూరు, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు గుంటూరు తూర్పు నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొనకళ్ల సత్యం, తల్లం సత్యనారాయణ (కన్నా ), చీతిరాల హేమంత్, డోగిపర్తి బద్రినాద్,మద్దుల సత్యం గుప్తా, బత్తిన శంకర్, శ్రీను నాయక్, మహం కాళీ నరసింహ రావు, వేములకొండ శ్రీనివాస్, సురే శ్రీనివాస్,ఏడుకొండలు, బ్రాహ్మసాని శ్రీనివాస్, ఖాసీం వలి, ఇమ్రాన్, రీయాసత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు కే. సంనెని శ్రీ అనిత ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా శివాలయం సెంటర్, రైలుపేట వంతెన వద్ద గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడిబోయిన శివశంకర్, గరిక శ్రీనివాసరావు సాంబశివరావు ,జంపాల నరేంద్ర ,అలేఖ్య ,స్త్రీ శక్తి మహిళలు తదితరులు. పాల్గొన్నారు.

## గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధించిన జగన్



గుంటూరు, మేజర్ న్యూస్ : గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య ఆశయాన్ని ఆచరణలో అమలు చేసి చూపిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రకటించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. టీఎల్వీ వీరాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, ఆర్యవైశ్య నేతలు దేవరశెట్టి చిన్ని, పబ్బిశెట్టి చిరంజీవి, అన్నదాన సత్రం ఛైర్మన్ పోకల వసంత్ తదితరులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, మహాత్ముడు చూపిన గాంధేయమార్గం ప్రపంచ మానవాళి మొత్తానికి అనుసరణీయమని కీర్తించారు. గాంధీజీ ఆశయ సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయాల ఏర్పాటు ద్వారా పల్లెలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్ది, మహాత్ముడు కన్న కలలను సీఎం జగన్ సాకారం చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కొరిటిపాటి ప్రేమ్ కుమార్, రెడ్డి కోటేశ్వరరావు, స్టాలిన్, రేజేటి నవీన్, సుబ్బరాజు తదితరులు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

# కోల్డ్ స్టోరేజ్ ను సందర్శించిన అధికారుల కమిటీ బృందం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల. రైలు పేట లో ఈనెల 19న శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాద సంఘటన పరిశీలనకు అధికారుల కమిటీ బృందం మంగళవారం. కోల్డ్ స్టోరేజ్ వద్దకు వచ్చారు .జిల్లా పరిపాలనాధికారి ఆదేశాలు మేరకు కోల్డ్ స్టోరేజ్ ను సందర్శించి యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. 11మంది అధికారులను కమిటీగా ఏర్పాటు చేసి విచారణ నిమిత్తం దుగ్గిరాల కోల్డ్ స్టోరేజ్ ను పరిశీలించేందుకు ఆ బృందం తరలివచ్చింది .తదుపరి పసుపు మార్కెట్ యార్డులో రైతు సంఘం నాయకులు పసుపు రైతులతో మాట్లాడి వారి వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ మాట్లాడుతూ శుభ 0మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి జిల్లా యంత్రాంగం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై రైతులతో మాట్లాడి వారి వద్ద నుంచి అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు .అన్ని శాఖల అధికారులతో సమన్వయమై విచారణ జరిపించి రైతులకు తగిన న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు .సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ లోనిల్వచేసుకున్న పసుపు రైతులు పూర్తిగా నష్టపోయారన్నా రు. ఈ ప్రమాదంపై సంపూర్ణమైన న్యాయమైన విచారణ జరిపి ప్రమాదం ఏవిధంగా జరిగిందో తేల్చాలని ముప్పాళ్ళ అన్నారు .ప్రమాదంలో నష్టపోయిన రైతం గానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి పూర్తిగా న్యాయం చేయాలన్నారు. పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పటి నుంచి రైతులతో కలిసి ఆందోళన చేపట్టామని, కలెక్టర్.ను కలిసిన తర్వాత అధికా రులతో కమిటీని ఏర్పాటు చేశార న్నారు .ఈ కమిటీ బృందం పరిశీలించిన మేరకు వారితో మాట్లాడి రైతులతో కలిసి అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు .ప్రస్తుతం పెరిగిన ధర ప్రకారం బీమా తో సంబంధం లేకుండా యజమాని బాధ్యత వహించి ధర ఇవ్వాలన్నారు. ప్రకృతి విపత్తుల సహాయ నిధి కింద రాష్ట్ర ప్రభుత్వం 3,500 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని ప్రభుత్వం స్పందించి రైతులకు ఇప్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్లెంరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన కమిటీ పరిశీలించి సమగ్రమైన దర్యాప్తును చేసి పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు .ఈ సమావేశంలో అధికారుల కమిటీ బృందం లో మార్కెటింగ్ ఏడి బి. రాజాబాబు ,జిల్లా లేబర్ అధికారి ఏ. గాయత్రీ దేవి ,ఉద్యాన శాఖ అధికారి బి .రవీంద్రబాబు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎన్ .వెంకటేశ్వర్లు, ఇండస్ట్రీస్ జీఎం ఎం. మదన్మోహన్ శెట్టి ట్రైన్ డిఎస్పి పి .గీతా కుమారి, జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్. మహిపాల్ రెడ్డి, నాబార్డ్ జీఎం జి.ఎం శరత్, పరిశ్రమల శాఖ అధికారి రాంబాబు, ఎమ్మార్వో కె .మల్లేశ్వరి, మండల వ్యవసాయ అధికారి.పి . శిరీష మార్కెటింగ్ యార్డ్ కార్యదర్శి ఎన్ .శ్రీనివాసరావు, సూపర్వైజర్ రాంబాబు, రాష్ట్ర పసుపు రైతు సంఘం అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వెంకటరామయ్య, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మొలక శివ సాంబిరెడ్డి, పసుపు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నూరు శాతం చెత్త సేకరణ జరగాలి



దుగ్గిరాలగుంటూరు, మేజర్ న్యూస్ : నగరంలో ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు, అధికారులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ నందివెలుగు రోడ్, ఎల్బి నగర్, బాలాజీ నగర్, పాత గుంటూరు తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి బస్టాండ్ రోడ్, నందివెలుగు రోడ్ మున్సిపల స్కూల్ ఎదురు చెత్త కుప్పలు ఉండడం పై సంబంధిత సెక్రెటరి పై ఆగ్రహం వ్యక్తం చేసి, ఎల్.బి.నగర్ కల్వర్ట్ వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ వ్యర్ధాలతో బ్లాక్ అయి ఉండడం పై సంబంధిత శానిటేషన్ సెక్రెటరి, ఇన్స్పెక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ సచివాలయం వారిగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలన్నారు. మధ్యాహ్నం ప్రాధా న్యత క్రమంలో గ్యాంగ్ వర్క్ జరగాలని, కార్మికులు, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల హాజరు నివేదిక ప్రతి రోజు ఇవ్వాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు కొందరు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలో కార్యదర్శులు అనధికారికంగా విధులకు గైర్హాజరైనట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నందివెలుగు రోడ్ మున్సిపల స్కూల్ ఎదురు చెత్త కుప్పలు ఉండడం పై సంబంధిత సెక్రెటరి జి.దాసు పై ఆగ్రహం వ్యక్తం చేసి, 2 రోజుల్లో సదరు ప్రాంతంలో వ్యర్ధాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్గించడం, ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయాలని ఆదేశించారు. ఎల్.బి.నగర్ కల్వర్ట్ వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ వ్యర్ధాలతో బ్లాక్ అయి ఉండడం పై సంబంధిత శానిటేషన్ సెక్రెటరి డి.జ్ఞాన రత్నం, ఇన్స్పెక్టర్ ఎం.ఐజాక్ లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. శానిటరీ సూపర్వైజర్లు పారిశుధ్య పర్యవేక్షణలో మరింత పిన్ పాయింట్ గా పరిశీలించాలని ఆదేశించారు. ఈ-ఆటోల ద్వారా సేకరించిన వ్యర్ధాలను జిటిఎస్ లకు తరలించేప్పుడు సమయపాలన ఉండాలని, జిటిఎస్ దగ్గర ఆటోల ట్రిప్పుల రిజిస్టర్ మైంటైన్ చేయాలన్నారు. జిటిఎస్ దగ్గర త్వరగా అన్ లోడ్ అయ్యేలా అదనపు సిబ్బంది, కాంపాక్టర్ లను అందుబాటులో ఉంచాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ ఆయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

# చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో లిమంచి లక్షణాలు



గుంటూరు మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో మంచి లక్షణాలు - సంపూర్ణ జీవితం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలలందరూ మంచి చదువును అభ్యసించి, ఉన్నతమైనటువంటి ఆలోచ నలతో ముందుకు వెళ్లాలని, చదువుతోపాటు మంచి ఆట, పాట, నైపుణ్యతలు కలిగి ఉండాలని, నేటి బాలలే నేటి పౌరులుగా అభివృద్ధి సాధించాలని, బాలలందరూ వారి హక్కులు వారు పొందుకోవాలని సూచిం చారు. కౌమార దశలో మాదకద్రవ్యాలు తీసుకో వడం వలన జరిగే అనర్థాల గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో హిందీ టీచర్ పి. రామారావు మాట్లాడుతూ బడి బయట ఉన్న బాలలు బడిలో ఉండే విధంగా చూడాలని, మన గ్రామంలో బాల్యవివాహాలు జరుగుతున్నా యని, బాలలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించి లక్ష్యంతో చదువుకోవాలని, ఎవరైనా బాల్యవివా హం చేయాలని తలంచితే మన గ్రామంలో మహిళా సంరక్షణ కార్యదర్శికి అలాగే బాలల రక్షణ యంత్రంగాలైన 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు, డయల్ పోలీస్ 100, మహిళా హెల్ప్ లైన్ 181 తెలియజేయాలని, మొబైల్స్ అతిగా వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి. మరియదాసు, స్కూల్ సిబ్బంది విజయ్ కుమార్, శ్రీధర్, రత్న కుమారి, క్రాఫ్ కో-ఆర్డినేటర్స్ జి.వెంకయ్య, జయరాజు, అరుణ ప్రశాంతి, మరియు 200 మంది బాల బాలికలు పాల్గొన్నారు.

## మేడికొండూరు మండలం లో ఈవియం మరియు వివిపాడ్‌ల ద్వారా అవగాహనా సదస్సులు



మేడికొండూరు మేజర్ న్యూస్: ది 24.01.2024 నుండి ది: 13.02.2024 వరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగం పై ఈవియం మరియు వివిపాడ్‌ల ద్వారా అవగాహనా సదస్సులు నిర్వహించబడునని తాడికొండ నియోజకవర్గ నోడల్ అధికారి శ్రీ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలియజేసినారు. అందులో భాగంగా ది: 30.01.2024న మేడికొండూరు మండలం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాల మేడికొండూరు మరియు మండల ప్రజా పరిషత్ పాఠశాల పేరేచర్ల ఆరోమైలు నందు పోలింగ్ కేంద్రాల 131, 133 to 138 వరకు గ్రామ ప్రజలతో "ఓటు హక్కు వినియోగం" ఈవియం మరియు వివిపాడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు శ్రీ Ch Venkateswarlu, Nodal Officer, శ్రీ సహాయ నోడల్ అధికారి టియస్సెన్ ప్రసాద్ ఇంచార్జ్ అధికారి పి రవి కుమార్ పోలిస్ సిబ్బంది వై సురేష్ బాబు మరియు సంబంధిత బూత్ లెవల్ అధికారులు హాజరైనారు.

## ఉత్తమ గుణసంపన్నుడు శ్రీరాముడు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : శ్రీరామచంద్రుడు ఉత్తమ గుణసంపన్నుడని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై మంగళవారం భాగవతంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. మల్లాది కైలాసనాథ్ ప్రవచనం చేస్తూ శ్రీరామచంద్రుని శ్రీరామచంద్రుని 16 ఉత్తమ గుణములను తెలియచేశారు, శ్రీరామచంద్రుడు అందరికీ ప్రియంగా కనిపిస్తాడని, ఆయన గుణాలను అందరు ఆచరణలో పెట్టాలన్నారు, అయోధ్య బాలరామూని విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుపుకున్న సందర్భంగా 16 రోజుల పాటు రోజూ రామనామ స్మరణ చేయాలన్నారు. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న చంద్రబాబుపై ధ్వజమెత్తిన.ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిన్న జరిగిన సభలో మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామం శ్రీ త్రికోటేశ్వర స్వామి (క్వారీ) వారి దేవస్థానం నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ. నిన్న జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడిన మాటలు చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. మతిస్థిమితం లేకుండా నోటికొచ్చినట్లు అబద్దాలు మాట్లాడారన్నారు. కొంచెం వెనక్కి తిరిగి చూసినట్లైతే తెలుగు రాష్ట్రాలలో మైనింగ్ డాన్ గా పేరుగాంచిన ధూళి'పాల' మీ ప్రభుత్వంలో తవ్విన గుంతలు కనపడేవని ఆయన ఎద్దేవా చేశారు.గత 25 సంవత్సరాలలో ఈ పొన్నూరు నియోజకవర్గం లో జరగని అభివృద్ధి ఈ 5 సంవత్సరాలలో చేసి చూపించా మన్నారు.మీ ప్రభుత్వంలో లాగా జన్మభూమి కమిటీ పేరుతో దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది ఏదీ లేదన్నారు. నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు.ఒక గ్రామానికి వెళ్దాం అక్కడే ఉన్న సచివాలయానికి వెళ్దాం.ప్రభుత్వ పాఠశాలకు వెళ్దాం.విలేజ్ హెల్త్ క్లీన్ కి వెళ్దాం..నీ జన్మలో ఇవన్నీ కట్టించావా చంద్రబాబు. ఇది కాదా అభివృద్ధి అంటే..మీ కుటుంబంలో మంచి జరిగితేనే మాకు ఓటు వేయండి... అని చెప్పే దమ్మున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు మీకు మరొక్కసారి బుద్ధి చెప్పడానికి సిద్ధం గా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రబాబు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



పొన్నూరు మేజర్ న్యూస్ : మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పొన్నూరు కుచెందిన కలగంటి రవీంద్రబాబు యామిని కుమారుడు జన్మదిన సందర్భంగా వివేకానంద సేవా సమితి హాస్టల్లో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది సంస్థఅధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఏదైనా దానం చేయడానికి ఎటువంటి కార్యక్రమం అయిన ఎందరో ఆకలిని తీర్చడం గొప్ప మనసున్న సహాయం కనుక ఇలాంటిఈ అన్నదాన కార్యక్ర మానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులు రవీంద్రబాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు చేసి తోటి వారికి సహాయం చేయగలరని కోరారు కాబట్టి ఎక్కడైనా ఫంక్షన్ హాల్లో కానీ ఎక్కడైనా అన్నం మిగిలిపోయి ఉంటే మాకు తెలియజేయండి మరియు మేము చేసే కార్యక్రమాల్లో మీరు పాల్గొని మీ వంతు సహాయం అందిస్తారని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుడివాడ పవన్ సంస్థ సభ్యులు సింహాద్రి తిరుమల శెట్టి జాహ్నవి మేఘనాథ్ గణేష్ మూర్తి పవన్ వివేకానంద సేవా సమితి సభ్యులు చంద్ర తదితరులు పాల్గొన్నారు

## సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలి



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతో పాటుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని కల్లం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం ఉమా శంకర్ రెడ్డి కోరారు. కళాశాలకు చెందిన ఐటీ విభాగం విద్యార్థులు కొన్ని రోజులుగా వివిధ పాఠశాలల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆన్లైన్ గేమ్స్, సైబర్ క్రైమ్ వల్ల కలిగే ఇబ్బందులు, డిజిటల్ టెక్నాలజీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వాటి వల్ల కలిగే దుష్ప్రణామాలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం విద్యార్థులను కళాశాల డైరెక్టర్ తో పాటు ప్రిన్సిపల్ బి ఎస్ బి రెడ్డి, ఐటి విభాగం అధిపతి మహమ్మద్ సిరాజుద్దీన్, ఉపాధి కల్పన అధికారి మాధవరావు, అధ్యాపకులు అభినందించారు.

## గాంధీ బోధనలు అనుసరనీయం - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : నేటి సమాజానికి మహాత్మా గాంధీ బోధనలు అనుసరణీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరల పాలన నుంచి భారతదేశానికి విముక్తి కల్పించడానికి మహాత్మా గాంధీ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. అహింసా సిద్ధాంతంతో ఆయన చేసిన పోరాటం ఆదర్శనీయమని, దేశానికి స్వతంత్రాన్ని సముపార్జించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్న రాజకీయాలను, పరిస్థితులను చూస్తే గాంధీజీ విసిగిపోయేవారని అన్నారు. ఎక్కడ చూసినా ఆశ్రిత పక్షపాతం,అవినీతి, అప్రజాస్వామ్యం రాజ్యమే లుతుందని అన్నారు. ప్రపంచ దేశాల్లో కొన్ని దేశాలు మహాత్మా గాంధీని ఒక దేవుడిలా భావిస్తూ గౌరవిస్తారని, అలాంటి మహాత్ముని మార్గంలో నేటి పాలకులు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెంటి వర ప్రసాద్, తల్లమ్ శేఖర్,వలివేటి కృష్ణ,పేరయ్య,రుస్తుం బాబు,కన్నా,పోపూరి నరేంద్ర తదితరులు నివాళులర్పించారు.

## మోరంపూడి .గ్రేటనాల్టేస్‌లో జాతీయ కుష్టు నివారణ పక్షోత్సవాలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని. మోరంపూడి గ్రామంలో గల గ్రేటనాల్టేస్ లో. మంగళవారం జాతీయ కుష్టు నివారణ పక్షోత్సవాలు నిర్వహించారు .ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టు నివారణ పక్షోత్సవాల్లో భాగంగా ఆసుపత్రి వద్ద మొదటి రోజున 40 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు దుప్పట్లను పంపిణీ చేశారు. విజయవాడ గొల్లపూడి కి చెందిన రోటరీ క్లబ్ ఆఫ్ డైరెక్టర్ ప్రవాస భారతీయులు జె.వి.ఆర్ సురేష్ కుమార్ సహకారంతో దుప్పట్లను అందజేశారు .తెనాలి ఏఎస్ఎన్ కళాశాల ఫార్మా విద్యార్థులు రోగులకు పండ్లు మందులను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రేట్ నాల్టీస్ డైరెక్టర్ వంగర హేమచంద్, ఆసుపత్రి సిబ్బంది శివ ,ప్రిన్సిపాల్ రవి ,రోటరీ క్లబ్ సభ్యులు మద్దాలి శ్రీనివాస్ కుమార్, జి .సత్యనారాయణ, డి. ఇమ్మానుయేలు, ఉమామహేశ్వరరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



గుంటూరు, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ లక్ష్మీ కుమారి , కలక్టరేట్ ఏ. ఓ పూర్ణచంద్ర రావు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , చేనేత, జౌళి శాఖ ఏ.డి వి.వనజ , కలక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: అనారోగ్యం కారణంగా మరణించిన చొప్ప శ్రీనివాస్ రావు కుటుంబానికి జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ మంగళవారం ఆర్థిక సాయం అందించారు. కుమారుడు సాయి తేజకు చేయూత ద్వారా లక్ష రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది. గుంటూరు జిల్లా డి సి ఆర్ బిలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఈనెల 16న గుండెపోటుతో మరణించారు. కార్యక్రమంలో జిల్లా లా ఆర్డర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, సెబ్ అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి రత్న స్వామి, ఏఆర్ డి.ఎస్.పి శాంతి కుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకట్రావు, పోలీస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్/ హోం గార్డ్ స్ ఆర్ ఐ రాజారావు, అసోసియేషన్ ట్రెజరర్ స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ హుస్సేన్, అసోసియేషన్ మెంబర్స్ ఎఎస్ఐ సాంబశివరావు, పట్టాభిపురం కానిస్టేబుల్ లక్ష్మణ్, జానయ్య, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## విధిగా హెల్మెట్ ధరించాలి : డిటిసి కరీం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఉపా రవాణా శాఖ కమిషనర్ షేక్ కరీం కోరారు. రహదారి భద్రత వారోత్సవాలు సందర్భంగా ద్విచక్ర వాహనాలు విక్రయించే షోరూం డీలర్స్ తో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గత ఏడాది హెల్మెట్ ధరించక పోవడంతో 230 మంది వాహన చోదకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని సూచించారు. ఐ ఎస్ ఐ ప్రమాణాలతో కలిగిన నాణ్యవంతమైన హెల్మెట్లను మాత్రమే విక్రయించాలని డీలర్స్ ను కోరారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు గోపాల్, జి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిక



మేడికొండూరు, మేజర్ న్యూస్: మేడికొండూరు మండల పరిధిలోని పొట్లపాడు గ్రామానికి చెందిన టిడిపి, జనసేన పార్టీలకు చెందిన పలువురు పత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు మేకతోటి సుచరిత సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి మంగళవారం చేరారు. పొట్లపాడు గ్రామానికి చెందిన పదిమంది గ్రామస్తులు వైయస్సార్ పార్టీలో ఆమె సమక్షంలో చేరారు. జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని దానికి అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందనీ వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, వైసిపి నాయకులు తాళ్లూరు వంశీ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ధర్నా

పొన్నూరు మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 1 తేదీన ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ వారి కార్యాలయం ఎదుట మున్సిపల్, విద్యారంగ సమస్యలపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎంఎం ఖుద్దూస్ తెలిపారు . స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్, విద్యారంగ సమస్యల ఇష్కారానికి ఏపీటీఎఫ్ కట్టుబడి పనిచేస్తుందన్నారు .ఫిబ్రవరి 1 తేదీన గుంటూరు కలెక్టర్ వారి



కార్యలయం ఎదుట జరిపే ధర్నా కార్యక్రమానికి మునిసిపల్ ఉపాధ్యాయులతో పాటు అన్ని యాజమాన్యాల ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో పాల్గొని, ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి ఎం వెంకటేశ్వర్లు జి శివరామ కృష్ణ, మేక శ్రీనివాసరావు, నర్సింహరావు, బాలక్రిష్ణ, నూరుద్దీన్, ఏ. శ్రీనివాసరావు, షేక్ బద్రుద్దీన్, షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష



మేడికొండూరు, మేజర్ న్యూస్: ప్రజారోగ్య పరిరక్షణ కే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు బృహత్తరంగా నిర్వహిస్తుందని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు మేకతోటి సుచరిత అన్నారు. మండలంలోని జంగంగుంట్ల పాలెం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడికొం డ నియోజకవర్గం సమన్వయకర్త, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు మేకతోటి సుచరిత పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నివాసంలో నివసించే ప్రజలందరికీ వారికి ఉన్న అనారోగ్య పరిస్థితులను బట్టి మెరుగైన వైద్య సేవలను ఇంటి వద్దకే అందించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాజకీయాల లో గతంలో ఎన్నడూ జరగని విధముగా కోట్లాది రూపాయల నిధులను హెచ్చించి. అన్ని విభాగాలను వైద్యులను అందుబాటులో ఉంచి విద్యం అందించే విధానం వలన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని అన్నారు. అలా ఉన్న ఎన్నికల్లో ప్రజలు గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది వైద్యం చేయించుకున్నారు . ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అనిరుద్, గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లి శ్రీదేవి సాంబిరెడ్డి, జడ్పిటిసి కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, వైఎస్ఆర్సిపి కన్వీనర్ తాళ్లూరు వంశీకృష్ణ, పలువురు వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా మారిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పార్క్

పొన్నూరు మేజర్ న్యూస్ : పట్టణ ప్రజలు మానసిక ఉల్లాసానికి పొన్నూరు పట్టణం 23వార్డులో రూ. 55 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పార్క్ మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేక పార్కులో వ్యర్థాలు, చెత్త కుప్పలుగా పెరుకుపోయి పిచ్చి మొక్కలు పెరిగి అద్వాన్నంగా మారింది. పార్కులోకి చిన్నారులు, వృద్ధులు అడుగుపెట్టాలంటే తీవ్ర ఇబ్బందిగా మారిందని



ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం అంబేద్కర్ పేరుకు అవమానం అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కు నిర్వహిన సక్రమంగా చేయాలని తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు




గుంటూరు, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ గారు తన కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ గారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల సమస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఆనాడు మహాత్మా గాంధీ అనుసరించిన బాటలోనే పోరాటం చేసి విధ్వంసక పాలనను తరిమికొట్టాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు మన వంతు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే అసలైన ఘనమైన, నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీజీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బాపనపల్లి

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం వద్ద గాంధీజీ గుడిలో పొన్నూరు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలోఘనంగా మహాత్మా గాంధీజీ 76వ వర్ధంతి. ఆర్యవైశ్యసంఘసభ్యులు. పొన్నూరు పట్టణం ఉన్న గాంధీజీ మండపంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘ సభ్యులతో పాటు పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు తోట రాంబాబు గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసిని వాళులర్పించారు. అనంతరం గుడివాడ వేణుగోపాల్ మాట్లాడుతూ అహింసా సత్యాగ్రహాలే ఆయుధాలుగా మలిచి అఖండ భారతదేశానికి స్వేచ్ఛ



స్వాతంత్రాలు అందించిన మహాత్మా గాంధీచిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వేణుగోపాల్ అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరియు పొన్నూరు పట్టణ అధ్యక్షులు తాటికొండ వెంకట శివరామకృష్ణ గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర ఈసీ నెంబర్ బాపనపల్లి లక్ష్మీ ప్రభాకర్ ప్రసాదరావు. గుంటూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ అవ్వరు వెంకటేశ్వర్లు పొన్నూరుమండల ఆర్యవైశ్య అధ్యక్షుడు బొలిశెట్టి రోశయ్య గుప్తా వాసవి క్లబ్ స్వర్ణపూరి కపుల్స్ అధ్యక్షులు పొట్టి రామకృష్ణ ,ఆర్యవైశ్య నాయకులు, పట్టణ ప్రజలు, గాంధీజీ అభిమానులు, జర్నలిస్టు సోదరులు, పాల్గొని గాంధీజీకి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.